కేసీఆర్ పాలనలో పనిచేసినందుకు గర్వపడుతున్నాం

మీదికొండ గ్రామ పంచాయతీ పాలకవర్గం

మీదికొండ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 2 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజా ప్రతినిధులుగా పనిచేసినందుకు గర్వపడుతున్నామని ప్రజాప్రతినిధులు అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో శుక్రవారం మండలంలోని మీదికొండలో పాలకవర్గాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సర్పంచ్ నగరబోయిన మణమ్మాయాదగిరి, ఉపసర్పంచ్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గ్రామంలో చేసిన అభివృద్ధి పది కాలాలపాటు గుర్తుండిపోతాయన్నారు. గ్రామ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన పీఆర్ ఏఈ రామకృష్ణా రావును ఘనంగా సన్మానించారు. కారోబార్ జగన్నాథం, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నపెండ్యాల సర్పంచ్, వార్డు సభ్యులకు...

సన్మానం పొందిన చిన్నపెండ్యాల జీపీ పాలకవర్గం

చిల్పూరు : చిన్నపెండ్యాల సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, వార్డు సభ్యుల పదవీ కాలంలో ముగియడంతో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఎంపీవో మాధుసూదనాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని సన్మానించారు. ఎంపీటీసీ తాళ్లపెల్లి ఉమా సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శశికుమార్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ ఎస్సీ కోఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్, ఉపసర్పంచ్ ఈర్ల రూపేశ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి సంపత్, కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి మల్లయ్య బుచ్చి కొమురయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు వీరే..

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం గురువారం ముగియడంతో ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకాధికారులు నియామకమయ్యారు. దీంతో శుక్రవారం వారికి కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందించారు. జఫర్‌గఢ్ మండలం జఫర్‌గఢ్ గ్రామ పంచాయతీకి వెటర్నరీ అధికారి మనోహర్, ఉప్పుగల్లు పీ మౌనిక, కోనాయిచలం, రఘునాథపల్లి, కూనూరు జీపీలకు ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, సాగరం, తిడుగు గ్రామాలకు తహసీల్దార్ ఆంజనేయులు, హిమ్మత్‌నగర్, లక్ష్మీనాయక్‌తండా, తిమ్మాపూర్‌లకు ఎంపీవో సుమన్, తమ్మడపల్లి(ఐ), తిమ్మంపేట పీఎస్‌లకు సారంగపాణి, తీగారం, సూరారం, షాపల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుకన్య, దుర్గ్యానాయక్‌తండా, ఏబీ తండా, రేగడి తండాలకు ఇరిగేషన్ ఏఈ పీ స్రవంతి, తమ్మడపల్లి(జి), ఓబులాపూర్, ముగ్ధంతండా జీపీలకు డీటీ హరిప్రసాద్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

రఘునాథపల్లి: మండలంలోని మేకలగట్టు, ఆంధ్రతండా, గిద్దెబండతండాలకు ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ లక్ష్మీపతి, మండెలగూడెం, రామరాయినిబంగ్లా, సోమయ్యకుంట తండాలకు ఏఈ ఐడీ భాస్కర్, ఇబ్రహీంపూర్, మాదారం, లక్ష్మీతండాలకు పశువైద్యాధికారి అశోక్‌రెడ్డి, భాంజీపేట్, కన్నాయపల్లి, కోడూర్‌లకు ఎంపీవో వెంకటేశ్వర్లు, కుర్చపల్లి, అయ్యవారిగూడెంలకు పీఆర్ ఏఈ టీకే సతీష్‌కుమార్, కోమాల్ల, గోవర్ధనగిరి, మల్లంపల్లిలకు పశువైద్యాధికారి రమ్య, అశ్వరావుపల్లి, వెల్ది, దాసన్నగూడెంలకు ఏఈవో రఘోత్తంరెడ్డి, రఘునాథపల్లికి డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ అధికారి వై రాజేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణపురానికి తహసీల్దార్ యుగేందర్, ఖిలాషాపురం, మంగళిబండతండా, పొట్టిగుబ్బడి తండాలకు పశువైద్యాధికారి దీపక్‌కుమార్, కంచనపల్లికి డీసీహెచ్‌వో సివిల్ సప్లయ్ ఏం రోజారాణి, శివాజీనగర్, గబ్బెట, రామన్నగూడెంకు ఎంపీడీవో ఆసీం, నిడిగొండ, పత్తేషాపురం, పడమటిగూడెంలకు ఏవో శ్రీనివాస్‌రెడ్డి, జాఫర్‌గూడెం, కుసుంబాయితండా, వేపలగడ్డ తండాలకు ఇరిగేషన్ డీఈపీటీ ఈఈ ఐబీ రామకృష్ణ నియామకమయ్యారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

శివునిపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి కొండల్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 2 : సర్పంచ్, వార్డు సభ్యుల పదవీ కాలం ముగియడంతో మండలంలోని శివునిపల్లి ప్రత్యేకాధికారిగా ల్యాండ్ సర్వేయర్ ఏడీ కొండల్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా పనులు చేయాలని సూచించారు. ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి తిరునగిరి శ్రీకాంత్, బిల్ కలెక్టర్ సుమలత పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తిమ్మంపేట విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 2 : మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి, తొమ్మిది మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కొండా రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తా
- చెరువులు నింపాలని మంత్రులకు విన్నవించా
- జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి
- నాగిరెడ్డిపల్లిలో ఓపెన్‌జిమ్, సీసీ కెమెరాలు ప్రారంభం
- పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి

నాగిరెడ్డిపల్లిలో ఓపెన్‌జిమ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి


రైతులకు కెపాసిటర్లు అందిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 2: జనగామ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోచన్నపేట, కొన్నె గ్రామాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లి వరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. గత ఏడాది 249 చెరువులకుగాను 157చెరువులు నింపుకోగా, ప్రస్తుతం ఐదు చెరువులు మాత్రమే నింపారని తెలిపారు. ఇటీవల హనుమకొండలో జరిగిన సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు సీతక్క, సురేఖకు జనగామ ప్రాంత అవసరాల గురించి వివరించానని, చెరువులన్నీ నింపాలని విన్నవించామన్నారు. తన విజయానికి నాగిరెడ్డిపల్లి ఎంతో కృషి చేసిందని, ప్రజలకు పాదాభివందనాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నిధులు కావాలని తొలుత రెక్వెస్ట్ చేస్తామని, వినకపోతే పోరాటం చేస్తామన్నారు. తన సొంతదైన నీలిమా హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యసేవలు అందించడంలో వెనుకంజ వేయనన్నారు. సర్పంచ్‌గా భవానీ, శశిధర్‌రెడ్డి దంపతులు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులతో కలిసి ఐదేళ్లు ఎంతో సేవ చేశారని, అది చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

కెపాసిటర్ల పంపిణీ..

నాగిరెడ్డిపల్లిలో పడమటికేశ్వాపూర్ ఎంపీటీసీ సక్కుబాయి తనయుడు, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి సొంత ఖర్చులతో వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు చేసే కెపాసిటర్లను అందించగా వాటిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ వేణుమాధవ్ చేతులమీదుగా రైతులకు పంపిణీ చేశారు. సుమారు రూ.30లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 2,600 కెపాసిటర్లను ఆయన అందించారు. ఎస్ఈ కెపాసిటర్ల ఆవశ్యకతను వివరించారు. అనంతరం భవానీ, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, పాలకవర్గం, అంగన్‌వాడీ, ఆశ, వీవోఏ, కారోబార్, పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి భవానీశశిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గంగం సతీశ్‌రెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, రజితావెంకట్‌రెడ్డి, సుశీల, వినయ్, నాయకులు సిద్ధిరాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్లేశ్, తిరుపతి, నర్సింహులు, శేఖర్, బాగులు, కృష్ణంరాజు, షబ్బీర్, బ్రహ్మం, జిల్లా సందీప్, తిరుపతిగౌడ్, ప్రకాశ్, తిరుపతిరెడ్డి, శ్రీధర్, హరిప్రసాద్, గోపాల్, ఆంజనేయులు, శివకుమార్, లక్ష్మణ్‌గౌడ్, ముశిని రాజుగౌడ్, ఆజాం, వేణుగోపాల్, వినోద్ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'ని పకడ్బందీగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్
- ఆలింపూర్, పెద్ద రాంచర్లలో నర్సరీ, ఉపాధి పనుల పరిశీలన
- వందరోజులు పూర్తి చేసిన కూలీలకు సన్మానం
- జీపీ రికార్డుల తనిఖీ.. పాల్గొన్న డీపీవో, డీఆర్డీవో

బచ్చన్నపేట : ఆలింపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 2: ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆలింపూర్‌లో నర్సరీని పరిశీలించిన అనంతరం ఉపాధి పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం అమలు చేసిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి కూలీలకు స్వీట్లు పంచారు. వంద రోజులు పూర్తి చేసిన నర్సరీ వనసేవక్ పోలెబోయిన నర్సింహులుకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన జీపీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు ఇంటి, నల్లా పన్నుల వసూళ్లు వందశాతం పూర్తి కావాలని ఆదేశించారు. జీపీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఉపాధి కూలీలు ఎంతమంది పనిచేస్తున్నారు. జాబ్‌కార్డులు ఎన్ని, ఇంటి, నల్లా పన్నుల డిమాండ్ ఎంత? ఎన్ని ఇండ్లు ఉన్నాయి? అభివృద్ధి ప్రణాళికలు రూ పొందించారా? అని కార్యదర్శి రేవతిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినందున ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైందని, ప్రజలకు అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. తాగునీటి సరఫరా రోజూ సక్రమంగా అయ్యేలా చ ర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి రికార్డులను ఆయన పరిశీలించారు.

పెద్దరాంచర్లలో..

జనగామ రూరల్: మండలంలోని పెద్దరాంచర్లలో నర్సరీని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చే యాలన్నారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈజీఎస్ దినోత్సవం సం దర్భంగా ఉపాధి హామీ కూలీలను సత్కరించారు. కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, అదనపు డీఆర్డీవో చంద్రశేఖర్, బచ్చన్నపేట ఎంపీడీవో రఘురామకృష్ణ, జీపీ ప్రత్యేకాధికారి విద్యాకర్‌రెడ్డి, ఏపీవో కృష్ణ, టీఏ కరుణాకర్, భాను, పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్, ఎఫ్ఏ రాజేశ్వర్, జనగామ ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, ఏపీవో భిక్షపతి, ఈసీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

రోడ్ సైక్లింగ్‌లో కొడవటూరు విద్యార్థి ప్రతిభ

సైక్లింగ్‌లో బంగారు పథకాలు సాధించిన అభిశ్రేయ్‌రెడ్డి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 2 : జనవరి నెల 29, 30 తేదీల్లో మేడ్చల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీల్లో బచ్చన్నపేట మండలం కొడవటూరుకు చెందిన గంగం అభిశ్రేయ్‌రెడ్డి ప్రతిభకనబర్చాడు. ట్రాక్‌లో 1 కిలోమీటర్ పోటీలో 1.15 సెకన్లలో, 10 కిలోమీటర్లు 18 నిమిషాల్లో చేరుకొని రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు జార్ఖండ్‌లోని రాంచీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈమేరకు ఉస్మానియా యూనివర్సిటీ శాట్స్ అకాడమి కోచ్ విజయభాస్కర్‌రెడ్డి వెల్లడించారు. దీంతో అభిశ్రేయ్‌రెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి అభినందించారు.

అక్కరాజుపల్లిలో అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధి బాలమోహన్‌రెడ్డి

తాగునీటి శుద్ధీకరణపై అవగాహన సదస్సు

తరిగొప్పుల, ఫిబ్రవరి 2: మండలంలో అక్కరాజుపల్లిలో రెయిన్ బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలవికాస నీటి శుద్ధీకరణ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంస్థ ప్రతినిధి బాలమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామస్తులు తాగునీటి కోసం ఉపయోగిస్తున్న బోరు నీటిని టెస్టింగ్ చేసి ఫ్లోరైడ్ శాతం ఎంత ఉన్నదనేది ప్రజలకు వివరించారు. రెయిన్ బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరికీ స్వచ్ఛమైన నీరు అందించడమే యూత్ లక్ష్యమన్నారు. మాజీ సర్పంచ్‌లు అమిరిశెట్టి వీరేందర్, జొన్నగోని కిష్టయ్యగౌడ్, గ్రామస్తులు రమేశ్, యాదగిరి, శ్రీనివాస్, వీరన్న, కార్యదర్శి అమరేందర్, సాంబరాజ్, తరుణ్ పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు కళాకారుల సన్మానం


సమ్మయ్యను సన్మానిస్తున్న నాయకులు

రఘునాథపల్లి/దేవరుప్పుల, ఫిబ్రవరి 2: పద్మశ్రీ అవార్డు అందుకున్న చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను తెలంగాణ ఉద్యమ చిత్రకారుడు, జనగామ జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గజవెల్లి విజయ్‌కుమార్, నవరస కళా మండలి అధ్యక్షుడు గజవెల్లి శివాజీ శుక్రవారం పలువురు కళాకారులతో కలిసి సన్మానించారు. సమ్మయ్య స్వగ్రామమైన అప్పిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందించారు. వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి ఎదిగి పద్మశ్రీ అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. గజవెల్లి ప్రతాప్, చింటు, కనకయ్య, రాజేశ్, హిమగిరి, మురళి, కృష్ణ, సోమరాజు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లికి చెందిన చిందుకళాకారుడు గడ్డం సమ్మయ్య శుక్రవారం స్వగ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. చింత హక్కుల పోరాట సమితి జాతీయ నాయకుడు గజివెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వేంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహులు, జాతీయ కార్యదర్శి రాగళ్ల ఉపేందర్, గుమ్మడవెళ్లి శివాజీ, సుధాకర్, అందె యాకయ్య, స్థానిక సర్పంచ్ పులిగిళ్ల సుధాకర్, శ్రీనివాస్, యాదగిరి, రాములు, సైదులు ఉన్నారు.

మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 2: మాదకద్రవ్యాలను సమష్టిగా నిర్మూలించాలని ఎస్సై శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలను అమ్ముతున్న వారి సమాచారం పోలీసులకు అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల యువతపై చెడు ప్రభావం పడుతుందని, తల్లిదండ్రులు గమనించి వాటికి దూరంగా ఉంచాలన్నారు. గంజాయి అమ్మినా, తాగినా నేరమేనని, కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మసూద్, భాస్కర్ ఉన్నారు.

చిత్రలేఖనంలో కేజీబీవీ విద్యార్థి ప్రతిభ

తేజస్వీనికి సర్టిఫికెట్‌ను అందిస్తున్న నిర్వాహకులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 2 : పర్యావరణ పరిరక్షణలో చిత్తడి నేలలు అనే అంశంపై జరిగిన చిత్ర లేఖనం పోటీల్లో కేజీబీవీ విద్యార్థిని ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి. రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా పాఠశాలల స్థాయిలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో హనుకొండలోని బీఈడీ కళాశాలలో గురువారం ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వ హించారు. పదో తరగతి విద్యార్థిని సీహెచ్ తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచింది. తేజస్వినికి గైడ్ టీచర్స్‌గా టీ మానస, జీ సుధ వ్యవహరించారు.

జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

జనగామ రూరల్, ఫిబ్రవరి 2: జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ సమావేశం జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణగౌడ్ స్వగృహంలో జరిగింది. ఈ నెలలో కొత్తగూడెంలో జరిగే సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 6న ధర్మకంచ మినీస్టేడియంలో ఎంపికలు జరుగుతాయని వెల్లడించారు. జనన ధ్రువీకరణ పత్రంతో ఉదయం 9గంటలలోగా పాల్గొనాలని సూచించారు. ఈ ఎంపికలో 8, 10, 12, 14 ఏండ్ల బాలబాలికలు పాల్గొనాలని పేర్కొన్నారు. వివరాలకు గంగిశెట్టి మనోజ్‌కుమార్ 9885046437, ఆవుల అశోక్ 9912453220, వంచ చంద్రశేఖర్‌రెడ్డి, 7799552233ను సంప్రదించాలన్నారు.

బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

చిల్పూరు, ఫిబ్రవరి 2 : బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని చిన్నపెండ్యాల జాతీయ రహదారిపై జరిగింది. హనుమకొండ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వైపు బైక్‌పై బొల్లం నవీన్, ఎలమకంటి నీలిమ వెళ్తూ రోడ్డు దాటుతున్న మేకల శంకర్‌ను ఢీకొట్టారు. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KONDAM SUKANYA** (New Name), previously called **BUCHAMMA CHANDUPATLA** (Old Name), R/o. H.No. 31-1-253/6, Bhadrakali Nagar, Road No.2, Bheemaram Village, Hasanparthy Mandal, Hanumakonda Dist., T.S., India. solemnly declare

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త.. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.

NTW-321488

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

వానకొండయ్య గుట్ట క్వారీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ హుస్సేన్

వానకొండయ్య గుట్టను పరిశీలించిన తహసీల్దార్

దేవరుప్పుల, ఫిబ్రవరి 2: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వానకొండయ్య గుట్టపై క్వారీ ప్రాంతాన్ని తహసీల్దార్ హుస్సేన్ శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాలతో పరిశీలించారు. ధర్మాపురం శివారు సర్వే నంబర్ 37లో 4.85హెక్టార్లలో అప్పటి ప్రభుత్వం క్వారీ పనులకు రోహిత్ మినరల్స్ కంపెనీకి అనుమతులు ఇచ్చింది. ఈ పనులతో వానకొండయ్య గుట్టపై ఉన్న దేవాలయానికి ముప్పు ఉందని కడవెండి వాసులు, ధర్మాపురం వాసులు క్వారీ పనులను అడ్డుకున్నారు. దీంతో గత మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజాభీష్టం మేరకు పనులు నిలిపివేశారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో సదరు కాంట్రాక్టర్ పది రోజుల క్రితం తిరిగి పనులకు ప్రారంభించేందుకు యంత్రాలను క్వారీ వద్దకు తెచ్చాడు. దీంతో స్థానికులు అడ్డుకుని యంత్రాలను వెనక్కి పంపారు. దీంతో పరిశీలించి నివేదిక సమర్పించాలని కోరడంతో ఎంఆర్ఐ రాజు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్‌తోపాటు క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు.

లింగంపల్లి జాతర పనులు ప్రారంభం

జాతర పనులను ప్రారంభిస్తున్న ఈవో వంశీ,నాయకులు

చిల్పూరు, ఫిబ్రవరి 2 : మండలంలోని లింగంపల్లి సమ్మక్క-సారలమ్మ జాతర పనులను శుక్రవారం ఈవో వంశీ ప్రారంభించారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, ఈసారి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం చదును చేసే పనులు, ఆలయానికి కలర్లు, వాటర్ పైపులైన్, మరమ్మతులను ప్రారంభించారు. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ సందర్శించారు. కల్లకోళ్ల బాలరాజు, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య తేజావత్ వినోద్, రవీంద్రచారి, అపరాదం రాజు, ఊరడి రాజు, కందుకూరి రాజు, తౌంటి రమేశ్, ఓదెలు, అశోక్, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఉపాధి హామీ' ఆవిర్భావ దినోత్సవం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 2 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలు కేక్ కట్ చేశారు. డివిజన్ కేంద్రంలోని రిజర్వాయర్ సమీపంలో మట్టిరోడ్డు పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో ఏపీవో ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయ